# భారత్-నేపాల్ జాయింట్ కమిషన్ సమావేశము (అక్టోబర్ 27, 2016)

అక్టోబర్ 27, 2016

భారత్-నేపాల్ జాయింట్ కమిషన్ యొక్క నాలుగవ విడత సమావేశము న్యూ ఢిల్లీ లో అక్టోబర్ 27, 2016 న జరిగింది. ఈ సమావేశానికి భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి, శ్రీ ఏం.జె. అక్బర్ మరియు నేపాల్ విదేశీ వ్యవహారాల మంత్రి, HE డా. ప్రకాష్ శరణ్ మహత్ సహాధ్యక్షత వహించారు. రెండు పక్షాల డెలిగేషన్లలో భారత విదేశాంగ కార్యదర్శి, డా. ఎస్. జయశంకర్ మరియు నేపాల్ విదేశాంగ కార్యదర్శి, Mr. శంకర్ దాస్ బైరాగి, మరియు ఇరు పక్షాల నుండి ఉన్నతాధికారులు వున్నారు. జాయింట్ కమిషన్ యొక్క మూడవ సమావేశము కఠ్మండు లో జులై 2014 లో జరిగింది.

చర్చలు సుహృద్భావ మరియు స్నేహపూర్వక వాతావరణం లో జరిగాయి. జాయింట్ కమిషన్ సమావేశం ముందు 26 అక్టోబర్ 2016 న ఉన్నతాధికారుల ప్రేపరేటరీ సమావేశం జరిగింది. జాయింట్ కమిషన్ ద్వైపాక్షిక బంధం లోని అన్ని అంశాలు సమీక్షించింది మరియు పరస్పర ప్రయోజనం కల ఉప ప్రాంతీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకుంది.

ఆగష్టు మరియు నవంబర్ 2014 లో మన ప్రధాన మంత్రి నేపాల్ కు చేసిన పర్యటనలు మరియు నేపాల్ ప్రధాన మంత్రి భారత్ కు ఈ సంవత్సరం ఫిబ్రవరి, సెప్టెంబర్ మరియు అక్టోబర్ లో చేసిన పర్యటనలతో సహా, ఉన్నత స్థాయి రాకపోకలలో ఉధ్భవించిన నిర్ణయాల అమలును ఇరు పక్షాలు సమీక్షించి సానుకూలంగా అంచనా వేసాయి. ఉన్నత రాజనైతిక స్థాయిలో జరుగుతున్న తీవ్ర ముఖాముఖీ మరియు ముఖ్యమైన ద్వైపాక్షిక యంత్రాంగాల

నిరంతర సమావేశాలు, నేపాల్ ప్రభుత్వం మరియు ప్రజలతో సంబంధాలను మరియు సహకారాన్ని బలపరచడానికి భారత్ ఇస్తున్న ప్రాధాన్యతను ప్రదర్శిస్తుంది.

అన్నీ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరియు రాజనైతిక రాకపోకలను సమీక్షించటానికి మరియు సాంప్రదాయిక సుహృద్భావ మరియు దగ్గరి బంధాలను మరింత పెంచటానికి అవసరమైన రాజనైతిక మార్గదర్శనాన్ని అందించటానికి జాయింట్ కమిషన్ ఒక అవకాశాన్ని కల్పించింది.

జాయింట్ కమిషన్ యొక్క చివరి సమావేశము తరువాత వాణిజ్యం, రవాణా, ఆర్థిక అంశాలు, పరస్పర పెట్టుబడులు, రక్షణ మరియు భద్రత, సరిహద్దు నిర్వహణ, విద్యుత్తు, జల వనరులు, వ్యవసాయం, సీమాంతర రవాణా సౌలభ్యం, విద్యా, సాంస్కృతిక మరియు యువజనుల రాకపోకలు, పర్యాటక రంగం, రైల్వేలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం మరియు మానవ వనరుల అభివృద్ధి మరియు ప్రజల మధ్య బంధాల ప్రోత్సాహం వంటి రంగాలలో గణనీయమైన పురోగతి వున్నదని ఇరు పక్షాలు గుర్తించాయి.

లైన్స్ ఆఫ్ క్రెడిట్స్ క్రింద జరుగుతున్న ప్రాజెక్టుల పురోగతిని జాయింట్ కమిషన్ సమీక్షించి వాటి అమలును వేగిరం చేయాలని అంగీకరించింది. అన్నీ అభివృద్ధి మరియు తెరై రోడ్ల వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సీమాంతర రైల్ లింకులు, అనుసంధాన చెక్ పోస్టుల అభివృద్ధి, సీమాంతర ట్రాన్స్మిషన్ లైన్ ప్రాజెక్టులు, హైడ్రో పవర్ ప్రాజెక్టు, సీమాంతర ఆయిల్ పైప్ లైన్ పురోగతిని దగ్గరగా గమనిస్తూ వుండాలని మరియు ఈ ప్రాజెక్టుల అమలు లో ఇరు ప్రక్కల వస్తున్న అడ్డంకులను పరిష్కరించి వీటి అమలును త్వరితం చేయాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

US$ 1 బిలియన్ల భారత ప్రభుత్వము యొక్క అంతర్-ప్రభుత్వ యోజనా సహాయం క్రింద, నేపాల్ ప్రభుత్వం భాగస్వామ్యముతో భూకంప-తదుపరి పునర్నిర్మాణ ప్రాజెక్టులపై త్వరగా ముందుకెళ్లడానికి తన సంసిద్ధతను భారత్ తెలిపింది.

వాణిజ్యం, రవాణా, పౌర విమానయానం మరియు జలవనరులు వంటి రంగాలలో సహకారాన్ని ప్రోత్సహించటానికి ద్వైపాక్షిక యంత్రాంగాలను త్వరలో సమావేశపరచాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి.

జాయింట్ కమిషన్ యొక్క తరువాయి సమావేశం నేపాల్ లో ఇరువురికీ అనువైన తేదీలలో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 27, 2016